# వాఉలం



# తీలంది

## ఒక ప్రశ్న

"చెడ్డవాళ్ళు స్వర్గానికి పోతారని నీవు అనుకుంటున్నావా?" నా మిత్రుణ్ణి అడిగాను.

"నేనలా అనుకోవడం లేదు" అన్నాడు.

"అలాగైతే నేను పరలోకానికి వెళ్ళే ఛాన్సులేదు. మరి నీవు?"

అతడు ఒక్క క్షణం తటపటాయించి అన్నాడు, "అవును, ఎందుకు వెళ్ళను? నేనంత చెడ్డవాణ్ణి కాదు."

"నీవు పాపివి కాదా?"

"మనందరం పాపులం కాదా?" అంతడు సందేహిస్తూ అన్నాడు.

"పాపులందరినీ దేవుడు చెడ్డవాళ్ళుగానే చూస్తాడు" అని చెప్పాను. "దేవుని వాక్యం చెబుతోంది, అందరును త్రోవతప్పి యేకముగా పనికిమాలినవారైరి" (రోమా 3:12). దేవుడు పాపులకు మాత్రమే రక్షణ ఇస్తున్నాడు. ఎందుకంటే మంచి వాళ్ళు తమకి రక్షణ అవసరం లేదనుకుంటున్నారు."

ఆపైన క్రీస్తు పాపుల కోసం చనిపోయాడని అతనికి చెప్పాను (రోమా 5:8). స్వర్గానికి ఏకైక మార్గం ఆయన ద్వారానే (రోమా 3:23,24). అతని పక్షంగా క్రీస్తు చెల్లించిన దానిని స్వీకరించవలసిందని అతణ్ణి బ్రతిమాలాను.

## జవాబును పాటించాడు

ఆ రాత్రి అతడు నా దగ్గరికి వచ్చి తన పాపాల గురించిన ఆలోచన తనకు నిద్ర పట్టకుండా చేస్తున్నదని చెప్పాడు. "దేవుడు పాపులకు మాత్రమే రక్షణ ఇస్తున్నాడని నీవు చెప్పిన మాట నా మనస్సులో మెదులుతూ ఉంది. రక్షణ పొందడ మెలాగో అడగాలని వచ్చాను. నేను ఘోరపాపిని. నా పాపాలు నన్ను కృంగదీస్తున్నాయి.

"నీవు చెల్లించలేని గొప్ప బాకీలాగా ఇది నీకు భారంగా అనిపిస్తున్నదా?"

"సరిగ్గా అలానే ఉంది" అతడు నిట్టూర్చాడు.

## వేధిస్తున్న ఋణం

"అలాటి బాకీ నీకు ఉంటే, అప్పు ఇచ్చినవాడికీ, చట్టానికీ నీవు భయపడుతూ ఉంటావు గదా? కానీ నీవంటే ఇష్టమున్న వారెవరన్నా నీ అప్పు తీర్చేస్తే?"

"నేను స్వేచ్ఛగా ఉంటాను. నా అప్పు తీర్చినందుకు ఆ మనిషికి శాశ్వతంగా కృతజ్ఞత కలిగి ఉంటాను."

"ఆ అప్పు నీవే తీర్చలేదని నీకేమైనా దిగులుగా ఉంటుందా?"

"ఎందుకుంటుంది? అప్పు తీరిపోయిందిగా, అంతవరకు చాలు. అప్పిచ్చినవాడితో గానీ, చట్టంతో గానీ నాకు ఇబ్బంది ఇక ఉండదు."

అప్పుడు అతణ్ణి అడిగాను, "నీ పాపాలు ఆ అప్పు అనుకో. దేవుడే నీకు అప్పిచ్చినవాడనుకో. నీ పాప ఋణం తీర్చడం అసాధ్యం. కానీ నిన్ను ప్రేమించే యేసుక్రీస్తు పూర్తిగా ఆ బాకీ తీర్చేశాడు. మన పాపాలను సిలువలో తనపై వేసుకుని, తన ప్రశస్థ రక్తంతో మనల్ని విడిపించాడని బైబిలు చెబుతోంది (1పేతురు 2:24; 1:18-19).

## తీరిన ఋణం

"మనం బాకీ తీర్చలేకుండా ఉన్నదానిని తీర్చడానికి దేవుడు తన స్వంత కుమారుణ్ణి పంపించాడు. క్రీస్తు చెల్లించినదానితో దేవుడు పూర్తిగా తృప్తి చెందాడు. ప్రశ్న ఏమిటంటే, నీవు తృప్తి చెందావా?"

"అవును, దేవునికి కృతజ్ఞతలు. కానీ నాకు రక్షణ ఎలా వస్తుంది?"

"దేవునికి వ్యతిరేకంగా నీకు ఉన్న పాప ఋణం నీవు తీర్చలేవని ఒప్పుకో. యేసు దాన్ని పూర్తిగా తీర్చివేశాడని నమ్ము. ఆపైన దేవుని క్షమాగుణానికై ఆయనకు కృతజ్ఞతలు చెల్లించు. నీ ఋణం తీర్చినవానిగా యేసుపై నమ్మకముంచు."

మిత్రమా, నీ పాపాలకై దేవుడు చెల్లించివేసినదానిని అంగీకరించు. బైబిలు ఇలా చెబుతోంది, *"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు"* (రోమా 10:9).

**క్రైస్తవ సత్య గ్రంథశాల**
ప్యాడిసన్‌పేట, తెనాలి-522 201
Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201